గంజాయి పట్టివేత.. ఇద్దరు నిందితుల అరెస్ట్

పట్టుబడిన గంజాయి, నిందితులతో ఎక్సైజ్ శాఖ సీఐ శంకర్, సిబ్బంది

కోదాడ రూరల్, డిసెంబర్ 27: గంజాయిని తరలిస్తున్న ఇద్దరిని కోదాడ ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఎక్సైజ్ శాఖ సీఐ శంకర్ కథనం ప్రకారం.. నేరేడుచర్లకు చెందిన ఎం.మధు హైదరాబాద్‌లో ఫుడ్ డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. అక్కడ పరిచయమైన కొందరు వ్యక్తులకు గంజాయి సరఫరా చేసేందుకు నేరేడుచర్లకు చెందిన తన స్నేహితుడు ఐ.యశ్వంత్ సహకారం తీసుకున్నాడు. ఇద్దరు కలిసి శుక్రవారం 900 గ్రాముల గంజాయిని ఏపీ నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్న క్రమంలో కోదాడ పట్టణ పరిధిలోని బాలాజీ నగర్ శివారులో ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్వహించిన వాహన తనిఖీల్లో పట్టుబడ్డారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ తెలిపారు. తనిఖీల్లో ఎస్ఐలు గోవర్ధన్, రామకృష్ణ, యాదయ్య, సిబ్బంది అసగర్ అలీ, శ్రీనివాస్, లక్ష్మీనారాయణరావు, సలీం, దాసు, రాము, నరేశ్, బాలు, జ్యోతి, భవాని పాల్గొన్నారు.

ఇసుక టిప్పర్ల పట్టివేత

మేళ్లచెర్వు, డిసెంబర్ 27: అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు టిప్పర్లను మంగలికుంట తండా వద్ద శుక్రవారం పోలీసులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు టిప్పర్లను పట్టుకొని స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ పరమేశ్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పేర్కొన్నారు.

పట్టుబడిన టిప్పర్లు

‘క్షయ రహిత సమాజమే లక్ష్యం’

కోదాడ రూరల్, డిసెంబర్ 27: మండలంలోని గణపవరం ఆరోగ్య ఉప కేంద్రంలో శుక్రవారం క్షయ వ్యాధి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరం సూపర్‌వైజర్ డాక్టర్ శ్యాంసుందర్‌రెడ్డి మాట్లాడుతూ.. క్షయ రహిత సమాజమే తమ లక్ష్యమన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి ఉచితంగా మందులు అందించేందుకు వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ కృష్ణవేణి, స్రవంతి, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశ వర్కర్లు ఉష, నాగలక్ష్మి, కృష్ణకుమారి పాల్గొన్నారు.

శిబిరంలో పాల్గొన్న వైద్యాధికారులు, ప్రజలు

‘దళితుల భూమి ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి’

పెన్‌పహాడ్, డిసెంబర్ 27: మండల పరిధి చీదెళ్ల గ్రామంలోని రంగనిబండ వద్ద ప్రభుత్వం దళితులకు ఇచ్చిన భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి డిమాండ్ చేశారు. శుక్రవారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో గ్రామంలో భూమిని పరిశీలించి మాట్లాడారు. సుమారు 70 ఏళ్ల క్రితం ప్రభుత్వం కొందరు దళితులకు భూమిని లావని పట్టా చేసిందని, వారిలో పిడమర్తి వీరయ్య, రాములు, లచ్చమ్మకు ఆరు ఎకరాలు ఇచ్చారని తెలిపారు. అయితే, అక్కడ వ్యవసాయానికి నీటి సౌకర్యం లేకపోవడంతో వారు పశువుల మేత కోసం ఆ భూమిని ఉపయోగించుకున్నారని తెలిపారు. దళితుల పేర్ల మీదనే రెవెన్యూ రికార్డుల్లో 2014 వరకు భూమి ఉందని తెలిపారు. అయితే, అగ్రకులానికి చెందిన కొందరు ఆ భూములను ఎప్పుడో కొనుగోలు చేశామని తప్పుడు పత్రాలు సృష్టించి రెవెన్యూ రికార్డుల్లో పేరు నమోదు చేయించుకున్నారని అన్నారు. భూమిని ఆక్రమించుకున్న వారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నందిగామ సైదులు, టేకుల సుధాకర్, బాధితులు పాల్గొన్నారు.

భూమిని పరిశీలిస్తున్న కేవీపీఎస్ నాయకులు

‘న్యూడెమోక్రసీ పార్టీల విలీన సభను జయప్రదం చేయాలి’

కోదాడ రూరల్, డిసెంబర్ 27: నేడు హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న రెండు న్యూడెమోక్రసీ పార్టీల విలీన సభను జయప్రదం చేయాలని అరుణోదయ సంఘం జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి కోరారు. ఈ మేరకు శుక్రవారం కోదాడలోని లాల్‌బంగ్లా ఎదుట విలీన సభ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి వక్కంతుల నరసింహారావు, రైతు కూలీ సంఘం నాయకుడు అలుగుబెల్లి సత్యనారాయణరెడ్డి, పీడీఎస్‌యూ నాయకులు డి.వేణు, పోకల మైసయ్య, రామారావు, ఖాసీం, కొండయ్య, చోటూ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

బస్సు సర్వీసులు పెంచాలని వినతి

తిరుమలగిరి, డిసెంబర్ 27: తిరుమలగిరి నుంచి హైదరాబాద్‌కు సాయంత్రం వేళల్లో బస్సు సర్వీసులను పెంచాలని కోరుతూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం తొర్రూర్ డిపోలో కంట్రోలర్ రమేశ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. తిరుమలగిరి నుంచి సాయంత్రం 5 గంటల తర్వాత కేవలం మూడు బస్సులు మాత్రమే హైదరాబాద్ వెళ్తున్నాయని, దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గతంలో మాదిరిగా 20 నిమిషాలకు ఒక బస్సు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

EDUCATION
★రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, ఫార్మసీ, GNM, నర్సింగ్, B.Ed, B.P.Ed, MBA. Dr. J S అకాడమి (ISO 9001 : 2015 సర్టిఫైడ్). ఫోన్: 8866977112
NT-337306

WANTED
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338986-All

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | చౌటుప్పల్ : 9182777638

ఆందోళన బాటలో పంచాయతీ కార్మికులు

- సమస్యలు పరిష్కరించాలని రెండు రోజుల పాటు టోకెన్ సమ్మె
- తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

మునుగోడు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు

నల్లగొండ రూరల్, డిసెంబర్ 27: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ వేతనాలు అందించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ కార్మికులు ఆందోళన బాట పట్టారు. గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఈ నెల 27, 28 తేదీల్లో టోకెన్ సమ్మెకు పిలుపు నివ్వడంతో శుక్రవారం పంచాయతీ కార్మికులు విధులు బహిష్కరించి మండల పరిషత్ కార్యాలయాల ఎదుట సమ్మె చేపట్టారు. తమకు నెలల తరబడి వేతనాలు రాక అర్ధాకలితో అలమటిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించి ఆదుకోవాలని కార్మికులు డిమాండ్ చేశారు. నల్లగొండ తాసీల్దార్ కార్యాలయం ఎదుట కార్మికులు చేస్తున్న సమ్మెకు కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు పాలడుగు నాగార్జున మద్దతు తెలిపి మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికులు అతి తక్కువ వేతనంతో పని చేస్తున్నారని, అది కూడా నెలల తరబడి పెండింగ్‌లో ఉండడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు పోలె సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికులను పర్మినెంట్ చేసి రిటైర్మెంట్ బెనిఫిట్‌గా రూ.5లక్షలు ఇవ్వాలన్నారు. టోకెన్ సమ్మెతో సమస్యలు పరిష్కారం కాకపోతే నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ మండల కార్యదర్శి బొల్లు రవీందర్, కార్మికులు పాల్గొన్నారు.

- చిట్యాల : గ్రామపంచాయతీ కార్మికులు టోకెన్ సమ్మెను నిర్వహించి, కనకదుర్గ సెంటర్‌లో నిరసన తెలిపారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేశ్ వారికి మద్దతు తెలిపారు. పంచాయతీ కార్మికుల సంఘం మండల కార్యదర్శి మహంకాల బాలమ్మ, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.
- కేతేపల్లి : తాసీల్దార్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె చేపట్టారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు ఆదిమళ్ల సుధీర్ మద్ద తు తెలిపారు. సమ్మెలో సంఘం నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.
- తిప్పర్తి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గామపంచాయతీ కార్మికులు సమ్మె నిర్వహించారు. సీఐటీయూ నాయకులు భీమగాని గణేశ్ మద్దతు తెలిపారు. శ్రామిక మహిళా మండల కన్వీనర్ మంత్రాల మంగమ్మ, గ్రామపంచాయతీ కార్మిక సంఘం అధ్యక్షుడు కంచర్ల జానయ్య, కార్మికులు పాల్గొన్నారు.
- పెద్దవూర : స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు ఎస్‌కే.బషీర్, సంఘం నాయకులు మంగారెడ్డి, రామకృష్ణ, మైనుద్దిన్, ప్రభాకర్, అంజిరెడ్డి, లక్ష్మమ్మ పాల్గొన్నారు.
- మునుగోడు : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు టోకెన్ సమ్మెను చేపట్టారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, ప్రధాన కార్యదర్శి ఎర్రగోని లింగయ్య, కార్మికులు పాల్గొన్నారు.

చిట్యాలలో నిరసన తెలుపుతున్న గ్రామపంచాయతీ కార్మికులు

తిప్పర్తిలో సమ్మెలో పాల్గొన్న గ్రామపంచాయతీ కార్మికులు

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు నివాళి

మిర్యాలగూడ, డిసెంబర్ 27: భారత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతికి పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు , జిల్లా ప్రజలు సంతాపం వ్యక్తం చేశారు. అన్ని మండల కేంద్రాల్లో మన్మోహన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. మిర్యాలగూడలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశ ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా ఆయన దేశానికి సేవలు అందించారన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్, నాయకులు పాల్గొన్నారు. నకిరేకల్‌లో మన్మోహన్‌సింగ్ ఫ్లెక్సీకి ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చౌగోని రజితాశ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

మిర్యాలగూడలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

అమిత్‌షాను మంత్రి పదవి నుంచి తొలగించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

నార్కట్‌పల్లి, డిసెంబర్ 27 : అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30న జిల్లా వ్యాప్తంగా నిరసన చేపట్టనున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో నిర్వహించిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని తిప్పికొట్టాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం గడిచిపోయినా ఆరు గ్యారెంటీలు మాత్రం అమలు కాలేదన్నారు. అంతకు ముందు మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, పార్టీ నాయకులు మెరుగు పెద్దులు మృతికి సంతాపం వ్యక్తం చేశారు. సమావేశంలో పార్టీ నాయకులు పార్టీ చెరుకు పెద్దులు, చింతపల్లి బయ్యన్న, కల్లూరి యాదగిరి, కుమ్మరి శంకర్, దండు రవి, కట్ట రామచంద్రం, భగవంతరెడ్డి, ముప్పిడి సత్యం, బొల్లెద్దు సైదులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

- మరొకరికి తీవ్ర గాయాలు

మహేశ్(ఫైల్)

హాలియా, డిసెంబర్ 27 : బైక్‌ను వేగంగా నడిపి ట్రాక్టర్‌ను ఢీకొన్న ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన శుక్రవారం హాలియాలో చోటు చేసుకుంది. ఎస్ఐ సతీశ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. అనుముల మండలం నాయుడుపాలెం గ్రామానికి చెందిన పుట్టా మహేశ్ (22) బైక్‌పై హాలియాకు వచ్చాడు. పని పూర్తి చేసుకొని హాలియా నుంచి స్వగ్రామానికి బయల్దేరాడు. మార్గమధ్యంలో ఆంజనేయ రైస్‌మిల్లు సమీపంలో అతివేగంగా వెళ్తూ ట్రాక్టర్‌ను ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన మహేశ్ అక్కడికక్కడే మృతి చెందాడు. అతడి వెనుక కూర్చున్న అదే గ్రామానికి చెందిన యువకుడు బాబీకి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు బాబీని వైద్యం కోసం నల్లగొండ ఏరియా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

‘సీపీఐ శతజయంతి సభను విజయవంతం చేయాలి’

చిట్యాల, డిసెంబర్ 27 : ఈ నెల 30న నల్లగొండలోని ఎన్‌జీ కాలేజీ గ్రౌండ్‌లో జరిగే సీపీఐ శతజయంతి బహిరంగ సభను జయప్రదం చేయాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో శుక్రవారం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ గ్రామశాఖ కార్యదర్శి జిల్లా సత్యం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బొడిగె సైదులు, కేతరాజు అంజయ్య, బొడిగె బక్కశెట్టి, బొబ్బల శంకర్‌రెడ్డి, దుబ్బ విఘ్నేశ్వర్, సీమ అంజయ్య, రత్నం లింగస్వామి పాల్గొన్నారు.



గుండ్రాంపల్లిలో జెండావిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ వాయిదా : డీఈఓ

రామగిరి, డిసెంబర్ 27: జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 30, 31తేదీల్లో నల్లగొండలోని డాన్‌బాస్కో హైస్కూల్లో నిర్వహించనున్న జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌ను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు డీఈఓ బి.భిక్షపతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి చెందగా రాష్ట్ర ప్రభుత్వం వారం రోజులు సంతాప దినాలుగా ప్రకటించిన దృష్ట్యా ప్రదర్శన వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. తదుపరి నిర్వహణ తేదీని త్వరలో ప్రకటిస్తామన్నారు.

నలుగురు జూదరుల అరెస్ట్

త్రిపురారం, డిసెంబర్ 27: పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను శుక్రవారం పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్ఐ వై.ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నీలాయగూడెం గ్రామ శివారులో సాయంత్రం 4గంటల సమయంలో బోగోజు రాంరెడ్డి కొట్టం వద్ద పేకాట ఆడుతున్నట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు దాడి చేశారు. పేకాడుతున్న నీలాయగూడేనికి చెందిన గున్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, అంజనపల్లికి చెందిన గ్యార రవి, బెజ్జికల్‌కు చెందిన కంచర్ల నరసింహ, సత్యనారాయణపురానికి చెందిన వెంగుల శ్రీనివాస్‌రావును పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. వారి వద్ద నుంచి రూ.20,560 నగదు, నాలుగు సెల్‌ఫోన్లు, రెండు బైక్‌లు, పేక ముక్కలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. పేకాట, కోడి పందేలు ఆడుతున్నా, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న వారు కనిపిస్తే వివరాలను పోలీలకు గానీ, సెల్ :8712670196 నంబర్‌కు తెలుపాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

చందంపేట(నేరేడుగొమ్ము), డిసెంబర్ 27 : నేరేడుగొమ్ము మండలం కాచరాజుపల్లి గ్రామానికి చెందిన బద్దెల గోవిందు శుక్రవారం విద్యుదాఘాతంతో మృతి చెందాడు. గోవిందు తన ఇంట్లో ఉన్న బోరును ఆన్ చేసేందుకు యత్నించగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్న గోవిందు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే వెంట వడ్త్య బాలు, తులసీరాం, కృష్ణ ఉన్నారు.

యూటీఎఫ్ మహాసభలను విజయవంతం చేయాలి : మధు

గుర్రంపోడు, డిసెంబర్ 27: ఈ నెల 28 నుంచి 30 వరకు జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 6వ విద్యా వైజ్ఞానిక మహాసభల విజయవంతం చేయాలని సంఘం మండలాధ్యక్షుడు కొదాటి మధుసూదన్ కోరారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ మహాసభల్లో ప్రభుత్వ విద్య బలోపేతంతో పాటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎంఈఓ నోముల యాదగిరి, సంఘం సభ్యులు బాలెం పాండరయ్య, గెజిటెడ్ హెచ్‌ఎం మంగ్లానాయక్, మండల ప్రధాన కార్యదర్శి బి. సైదులు, ఉపాధ్యక్షుడు యాదగిరి, ఎం. సురేశ్, విజయేందర్, విజయనిర్మల పాల్గొన్నారు.

ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్ అక్రమం

- మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి

హుజూర్‌నగర్ రూరల్, డిసెంబర్ 27: తెలంగాణ ఉద్యమకారుడు, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టును ఖండిస్తున్నామని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు, మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. శ్రీనివాస్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గ చర్య అని మండిపడ్డారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ అరాచకాలపై ప్రశ్నిస్తున్నందుకే బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్‌లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎఫ్ఐఆర్‌లో పేరు లేకుండా, ఎలాంటి నోటీసులు లేకుండా అరెస్ట్ చేశారన్నారు. బీఆర్ఎస్ నాయకులకు కేసులు, జైళ్లు కొత్త కావని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు.

వాసవీ క్లబ్ నూతన కార్యవర్గం

నేరేడుచర్ల, డిసెంబర్ 27: స్థానిక వాసవీ క్లబ్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. మండల కేంద్రంలోని మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వాసవీ క్లబ్ అధ్యక్షుడిగా ఈగ శ్రీనివాసరావు, కార్యదర్శిగా అయిత కృష్ణ సుమంత్, కోశాధికారిగా నకిరకంటి వంశీకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికకాగా, క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి వారికి నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో గెల్లి లక్ష్మీనరసింహారావు, జూలూరు అశోక్, తాళ్లూరి శ్రీనివాస్, జోన్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, కందిబండ శ్రీనివాస్, తడకమళ్ల స్వామి, గోళ్ల సుధాకర్, కట్టమూరి మధు, రవికుమార్, కిషన్, రమేశ్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గానికి నియామక పత్రం అందజేస్తున్న క్లబ్ గవర్నర్ విజయలక్ష్మి

గాలి, నీటితోనే మానవ మనుగడ

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 27: ఉమ్మడి రాష్ట్రంలో సుమారు 35 లక్షలకు పైగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్ సంస్థలో స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావడం సంతోషకరమని గ్రీన్ రివల్యూషన్ సంస్థ రాష్ట్ర కో–ఆర్డినేటర్ యానాల వెంకటరెడ్డి అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ, గ్రీన్ రివల్యూషన్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక సరస్వతి విద్యా నిలయంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛంద సంస్థల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మట్టి, గాలి, నీరు కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అవి లేకపోతే మానవ మనుగడ లేదన్నారు. కాగా, ప్లాస్టిక్ నివారణ, మొక్కల రక్షణ, నీటి నిల్వ వంటి పలు అంశాలపై ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దండ మురళీధర్‌రెడ్డి, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు నెమ్మాది సంజీవయ్య, కొండారెడ్డి, ముప్పారపు నరేందర్, యాతాకుల సునీల్, బాలాజీ, జ్యోతుల శ్రీనివాస్, సుధాకర్, వంశీ, వేణుమాధవ్, మామిడి పరంధాములు, మదనాచారి, అలెగ్జాండర్, సీజీఆర్ జిల్లా బాధ్యుడు శంకర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న యానాల వెంకటరెడ్డి

నిరుపయోగంగా రైతు వేదికలు

మఠంపల్లి, డిసెంబర్ 27: పంటల సాగుపై రైతులకు సలహాలు, సూచనలు చేసేందుకు మండలంలో నిర్మించిన రైతు వేదికలు నిరుపయోగంగా మారుతున్నాయి. సాగులో వస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు ఎప్పటికప్పుడు అందించేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయ క్లస్టర్ల వారీగా రైతు వేదికలను ఏర్పాటు చేసి అందుబాటులోకి తీసుకొచ్చింది. మండల కేంద్రంతో పాటు పెదవీడు, వర్దాపురం గ్రామాల్లో రైతుల సౌకర్యార్థం రైతు వేదికలు ఏర్పాటు చేశారు. కాగా, పెదవీడు, వర్దాపురం గ్రామాల్లోని రైతు వేదికలు నిర్వహణ లేక, అధికారులు పట్టించుకోకపోవడంతో పనికిరాకుండా పోతున్నాయి. వర్దాపురం రైతు వేదిక చుట్టూ పిచ్చి మొక్కలు మొలిచి అధ్వానంగా తయారైంది. ఇప్పటికైనా వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు స్పందించి రైతు వేదిక భవనాలను వినియోగంలోకి తీసుకురావాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

వర్దాపురం రైతు వేదిక చుట్టూ పిచ్చి మొక్కలు

దంపతులకు ‘గౌరీ శంకర్‌జీ’ యువ పురస్కారం

గరిడేపల్లి, డిసెంబర్ 27: మండల పరిధిలోని పరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కందుల ప్రపూర్ణ, కిశోర్‌రెడ్డి దంపతులు గౌరీ శంకర్‌జీ యువ పురస్కారం అందుకున్నారు. ఈ నెల 25న సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఏబీవీపీ 43వ రాష్ట్ర మహసభల్లో పురస్కారం అందుకున్నట్లు వారు శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఆశ్రి సొసైటీని స్థాపించి దశాబ్ద కాలంగా పేదలకు అన్న, వస్త్ర దానాలు చేయడం, నిత్యావసర సరుకుల పంపిణీ, పేద విద్యార్థులను చదివించడం, వైద్యానికి ఆర్థిక సాయం చేయడం వంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. తమ సేవలను గుర్తించి పురస్కారంతో పాటు రూ.50 వేల చెక్కును అందజేసినట్లు వారు తెలిపారు.

నిబంధనలు పాటించని పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వినయ్

మోతె, డిసెంబర్ 27: ప్రైవేట్ పాఠశాలల్లో అక్రమంగా కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్నారని, నిబంధనలు పాటించని పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అక్కినపల్లి వినయ్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మోతెలో పలు ప్రైవేట్ పాఠశాలలు పూర్తిస్థాయిలో అనుమతి లేకుండా నడుస్తున్నాయని, వాటికి తోడుగా కోచింగ్ సెంటర్ల పేరుతో విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా సల పాఠశాలల్లో మౌలిక వసతులు కూడా సరిగా ఉండడం లేదని తెలిపారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు మధు, రాకేశ్, శివ పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

నేరేడుచర్ల, డిసెంబర్ 27: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. నేరేడుచర్ల నుంచి పాత నేరేడుచర్లకు వెళ్లే రోడ్డు పక్కనే ఉన్న ఈ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి ప్రమాదాలకు నిలయంగా మారింది. ఏదైనా ప్రమాదం జరిగినపుడు విద్యుత్ సరఫరా నిలిపివేసేందుకు ఆన్ ఆఫ్ స్విచ్ వద్దకు వెళ్లే వీలు లేకుండా ఉంది. విద్యుత్, మున్సిపల్ అధికారులు స్పందించి, ఏదైనా ప్రమాదం జరగక ముందే ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ అల్లుకున్న చెట్ల తీగలు

‘సీపీఐ బహిరంగ సభను విజయవంతం చేయాలి’

పాలకవీడు, డిసెంబర్ 27: నల్లగొండలోని ఎన్జీ కళాశాల మైదానంలో ఈ నెల 30వ తేదీన నిర్వహించే సీపీఐ శత వార్షికోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా నాయకుడు ధనుంజయ నాయుడు పార్టీ శ్రేణులను కోరారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని గుండెబోయిన గూడెం గ్రామంలో బహిరంగ సభ ప్రచార కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. సీపీఐది మహోజ్వల పోరాట చరిత్ర అని అన్నారు. పేదలు, కార్మికులు, రైతులు, రైతు కూలీల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తుందని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ముల్క జానయ్య, నాయకుడు శెట్టి సైదులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.